# 2013 - అధ్యక్షుని పలుకులు

2013 సంవత్సరమునకు సంఘ పక్షముగా ఆహ్వానము పలుకుట నాకు ఎంతో సంతోషముగా ఉన్నది. 2012 సంవత్సరము అంతయు దేవుడు మనకు తోడుగా ఉన్నందుకు మరియు సంఘ కార్యక్రమములన్నియు జయకరముగా జరిగించుటకు సహాయం చేసిన దేవునికి వందనములు. 2012 సం॥లో సంఘ కార్యక్రమముల ద్వారా సంఘము ఆత్మీయంగా అభివృద్ధి చెందినది అనుటకు నాకు ఏమాత్రము సందేహము లేదు. గత సంవత్సరము జనవరి 1వ తారీఖున నేను సంఘముతో మాట్లాడుతూ చెప్పిన మాటలు **"ఆత్మీయత మరియు దైవ భయం అనునవి మనకున్న సమస్యలకు పరిష్కారంగాను, ఆశీర్వాదమునకు కారకంగాను ఉన్నవి"** అని జ్ఞాపకము చేయుచున్నాను.

చాలామంది ప్రముఖ జ్యోతిష్యులు, జ్యోతిష్య శాస్త్రవేత్తలు 21-12-2012 తారీఖుతో ఈ ప్రపంచం అంతమవునని తెలియజేసిరి. అయితే ఈ రోజు అనగా 1-1-2013 తారీఖున అవన్నీ నిస్సందేహముగా అసత్యములని తేలిపోయినది. మత్తయి 24:36లో యేసుప్రభువు వారు చెప్పిన మాటలు **"కాలములు సమయములు తండ్రి ఆధీనములో ఉన్నవి"** అని సంఘమునకు జ్ఞాపకము చేయుచున్నాను. అందును బట్టి అంతము ఎప్పుడు అన్నదాని కంటే దాని కొరకు సిద్ధపాటు యొక్క ఆవశ్యకతను గూర్చి ఆలోచించుట మంచిది.

ఇక్కడ క్రీస్తు ప్రభువు వారి యొక్క రెండవ రాకడను గూర్చి ప్రస్తావించాలని ఆశిస్తున్నాను మొదటి రాకడలో ఆయన తన్నుతాను తగ్గించుకొని దాసుని రూపము దాల్చుకొని వచ్చెను. అదే రెండవ రాకడలో ఆయన రాజులకు రాజుగా ప్రభువులకు ప్రభువుగా తన మహిమతో వచ్చును. మొదటి రాకడలో ఆయన సర్వ మానవాళి పాపములకు ప్రాయిశ్చిత్తముగా, శిలువ మరణం పొందుటకు వచ్చెను. ఆయన రెండవ రాకడలో ప్రపంచమంతటిమీద న్యాయాదిపతిగా వచ్చును. మొదటి రాకడను గురించి ఎన్నో ప్రవచనములు ఉన్నను వాటి ప్రభావము నాటి ప్రజలపై ఏమియు కనబడలేదు. ఆలాగుననే రెండవ రాకడను గురించి కూడ దైవ గ్రంధములో ఎన్నో ప్రవచనములు ఉన్నవి. మొదటి రాకడ నాటి ప్రజలవలె కాక మనం సిద్ధపడి ఆయన రెండవ రాకడ కొరకు కనిపెట్టవలసినవారమైయున్నాము. ఇహలోక సంబంధమైన మాలిన్యం మనకంటకుండా జాగ్రత్తపడుదము. మాలిన్యం అనగా లోక సంబంధమైన ఆచారములు, మూడ నమ్మకములు, కర్మకాండ, సాంప్రదాయాలు మొదలగునవి. ఇవన్నియు క్రీస్తు విరోధి ప్రేరితములును (1తిమోతి. 4:1) దైవ వ్యతిరేకములును (2థెస్స. 2:9,10) అయి వున్నవి. తొలుత ఆకర్షణీయముగాను, లాభసాటిగాను, జ్ఞానయుక్తములైనట్లుగాను కనిపిస్తాయి. అయితే వాటి అంతము నాశనము, నరకము.

2013 సం॥ము కొరకు సంఘము అనేక కార్యక్రమములను (ఉజ్జీవ కూటములు, సెమినార్లు, రిట్రీట్‌లు మొ॥వి) రూపొందించి కేలండర్‌గా ముద్రించి మీ చేతుల్లో పెట్టడం జరిగినది. అంతమాత్రమే కాకుండ ఈ సంవత్సరము మన సంఘము క్రొత్త కేలండర్‌ను ముద్రించి, నెలవారీ కార్యక్రమములను హైలైట్ చేయడం జరిగినది. కాబట్టి సంఘమంతా ప్రార్ధనా పూర్వకంగా వివిధ కార్యక్రమములలో పాల్గొని ఆత్మీయ మేలులు పొందగలరని ఆశిస్తున్నాను. 2013 సం॥లో నూతనముగా సంఘములు, బైబిల్ కాలేజీ, హిందీ ఆరాధన ప్రారంభించవలెనని ఆలోచన కలదు ప్రార్ధించండి. ఉచిత వైద్య శిబిరములు కూడా నిర్వహించగలుగునట్లు ఇరువాడ దగ్గర గల వృద్ధుల ఆశ్రమం అభివృద్ధి చేయగలుగునట్లు ప్రార్ధించండి. వృద్ధుల ఆశ్రమంలో చేర్చుకొనుటకు మీకు తెలిసిన వృద్ధ విదవరాండ్రు వుంటే తెలియజేయవలెను. సంఘ స్త్రీల సమాజం, యూత్, సండేస్కూల్ కార్యక్రమాలన్నీ జయకరంగా జరుగునట్లు ప్రార్ధించండి. ముఖ్యముగా సంఘ సువార్త కార్యక్రమములు నిర్విఘ్నంగా సాగి పోవుట కొరకు ప్రార్ధించండి. అయితే ఒకమాట. సంఘము ఆలోచించి చేసే కార్యక్రమము **"సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించుట"** అను మన గురి నెరవేర్చుట మరియు సంఘ సభ్యుల ఆత్మీయ మేలు కొరకేనని సంఘమునకు తెలియజేయుచున్నాను. మన సంఘ వెబ్ www.cbchurchvizag.com ను మీరు తరచు సందర్శిస్తూ పై ప్రదేశములలో ఉన్న మీ బందువులను కూడ చూడమని ప్రోత్సాహించండి.

ఆఖరుగా సంఘమునకు ఒక ప్రత్యేక మనవి. మన సంఘ బుక్‌స్టాల్‌లో తెలుగులోను, ఇంగ్లీషులోను లభ్యమగుచున్న **ఆయన ఘనత కొరకు నా సర్వస్వం** అనే అనుదిన ధ్యానమాలిక ప్రతీ ఒక్కరు కొని చదవవలసినదిగా మనవి. అందును బట్టి 2013 సం॥ ముగింపు నాటికి మీరు తప్పక ఆత్మీయంగా ఎదుగగలరని చెప్పగలను. నా పక్షముగా, నా కుటుంబ పక్షముగా, సంఘ కాపరులు డీకన్ బోర్డు మరియు ఆగ్జిలరీస్ పక్షముగా మీ అందరకు 2013 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయుచున్నాను. దేవుడు మిమ్ములను బహుగా దీవించును గాక!

ఆయన సేవలో

**(రెవ. పి. వి. ప్రసాద్)**

B.Com, M.A., B.L., PGD (IRPM), B.D.,

అధ్యక్షులు

# 2013 - PRESIDENT'S ADDRESS

I am delighted to invite you all on behalf of Church into the year 2013. I thank God for His presence in the whole year 2012 and for enabling us to conduct all our Church programs successfully. I am not at all hesitating to say that in the year 2012 the Church has grown spiritually due to Church programs. I would like to remind you the words spoken by me on 1st January 2012 that spirituality and fear of God are essential to overcome problems and for receiving blessings.

Many astrology experts predicted that on 21-12-12 the World will come to an end. Today the 1st January 2013 it is proved beyond doubt that all those predictions are wrong. In Mathew 24:36. Jesus said that times and seasons are on the control of the Father. We should think more on the preparations for the end times rather than the time of end itself.

Here I want to say about the Second Coming of Lord Jesus. In His First Advent, Jesus came with humility and in the likeness of slave whereas in His Second Coming He will come as King of kings and Lord of lords with Glory. In His First Advent Lord Jesus came to this world to die on the Cross as atonement for the sins of the whole World. But in His Second Advent He will come to Judge the World. There were many prophecies about His First coming but people were not in any way effected / influenced by it. Likewise there are many prophecies about Jesus Second coming in the Holy Bible. Unlike the people living at His First Coming let us all be prepared and watchful toward His Second Coming. Let us be aware and cautious, lest the filth and rubbish of the world attract us. Superstitions, traditions, rituals etc are the filth of the world. These are inspired by the anti Christ (1 Tim. 4:1) and unscriptural (2Thess. 2:9-10). They appear to be attractive beneficial and intellectual but their result is destruction and hell.

The Church has scheduled many programs such as Revival Meetings, Seminars, and Retreats etc in this year 2013. This year a new calendar is prepared in which all the scheduled programs of the Church are highlighted according to their dates. The Church is requested to prayerfully participate in all these Church programs and receive God's blessings. We are planning to start new Branch Churches, Bible College, Hindi Service etc in the year 2013. Also we want to conduct free Medical camps and develop our old age home at Eruwada. We need your sincere prayers. If you know any widow or aged person who needs shelter and care bring them or inform Church administration. Women's Fellowship, Youth wing and Sunday school wings of our Church needs your prayer support. Please pray for our daily, monthly and yearly Evangelical programs, so that we continue without any hindrances. Let me tell you that whatever we plan and execute, it is only to fulfill our goal that is "We preach the Christ Crucified" and to strengthen the congregation spiritually. Visit our Church website **www.cbchurchvizag.com** and introduce it to your friends and relatives staying away from home.

Finally I encourage you to kindly buy and read the Book "My Utmost for His Highest" from our Church book stall, which is available both in English and Telugu at reduced price. This will surely enable you to grow spiritually in this year 2013. On behalf of my family, Pastors, Deacon Board Members and auxiliaries I wish you God centered and prosperous New Year of 2013.

May God Bless you all abundantly.

Yours in His Service,

(Rev. P. V. PRASAD)

B.Com, M.A., B.L., PGD (IRPM), B.D.,

President